జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 29 సెప్టెంబర్ 2026 పేజీలు:17





## పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన ఎదుగుదల

**గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే పౌష్టికాహారం ఎంతో అవసరమని సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, రాయినిగూడెం సర్పంచ్ రామం జి గౌడ్ అన్నారు.

వివరాలు 2లో

# రేషన్ పంపిణీ లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన కాంగ్రెస్ సర్కార్





- దేశంలోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు
- 15 వేల కోట్ల తో 3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం పంపిణీ
- పదేళ్ళు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం
- రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాంది పలికిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్.వి గార్డెన్స్ లో నియోజకవర్గానికి సంబంధించిన లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

- మిగతా 2 లో..

# సర్ వివాదంపై సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలో కాంగ్రెస్ నిరసన..



- డీసీసీ అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ ఎదుట నిరసన.

**భువనగిరి,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియపై నెలకొన్న వివాదా నికి,బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈ సి) సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి పట్టణంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

- మిగతా 2 లో..

# రేషన్ పంపిణీ లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన కాంగ్రెస్ సర్కార్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులతో పాటు,స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని,3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 15వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86 వేల 960 రేషన్ కార్డులు ఉంటే తాము అధికారంలోకి వచ్చాక జనవరి 2025 నుండి ఇప్పటివరకు 1,01,688 రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డుల సంఖ్య ఒక లక్ష 526 కి చేరిందని తెలిపారు. గతంలో 2,56,000 మందికి రేషన్ బియ్యం ఇస్తుండగా, తాము అదనంగా 42,000 మందికి రేషన్ ఇస్తున్నామని, ప్రస్తుతం రెండు లక్షల 98,590 మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌక ధర దుకాణం మంజూరు చేస్తామని , నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని ,అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ కు సంబంధించిన ఫైలు క్లియర్ చేస్తామని , మిర్యాలగూడ బస్టాండ్ ఆధునికరించేందుకు చర్యలుతీసుకుంటామని మంత్రి వెల్లడించారు.నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ తాము అధికారం లోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఎల్ నినో ప్రభావం వల్ల నాగార్జున సాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న పంటలు కాపాడదంతో పాటు, చెరువులను నింపడం, హైదరాబాద్ వరకు తాగునీటినిఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, రైతులకు సాగునీరందించే లక్ష్యంతోపనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను అమలుచేస్తున్నదన్నారు .స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం తోపాటు , మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని,అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం మంజూరు చేయాలని,మిర్యాలగూడ లో ఎన్ఎస్ పి స్థలంలో తహసిల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయా లకు నిధులు కేటాయించాలని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని, డిఎంఎఫ్ టి , సిఎస్ఆర్ నిధుల ద్వారా అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, రేషన్ కార్డులలో కొత్తవారిని చేర్చడం జరిగిందని, ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతున్నదని, స్మార్ట్ రేషన్ కార్డు వల్ల బియ్యం తీసుకున్నది లేనిది తెలుసుకునే వివరాలతో పాటు, పూర్తి వివరాలను ట్రాక్ చేసే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సుధ మాట్లాడారు.మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేష్, స్థానికతహసిల్దార్ శ్రీనివాస్ ,మున్సిపల్ కమిషనర్ శ్రీజ నియోజకవర్గంలోని తహసిల్దారులు, తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర అభివృద్ధి: ఎమ్మెల్యే

**నూతనకల్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో నిర్మించే ఆహార ధాన్యాల నిల్వ కేంద్రం, గుండ్ల సింగారంలో 10 లక్షల వ్యయంతో నిర్మించే సంఘ బంధం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అరాచకాలు సృష్టించి దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని నియోజకవర్గానికి మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నూతనకల్ మద్దిరాల మండలాలలో దీర్ఘకాలికంగా ఉన్న సీలింగ్ భూములను సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పరిష్కరించామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్,జటంగి సరిత కృష్ణ యాదవ్,జన్నారెడ్డి వివేక్ రెడ్డి,కట్ట మల్లారెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి,పాల్వాయి నాగరాజు,నకరికంటి వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.



# పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన ఎదుగుదల

మొదటిపేజీ తరువాయి

రాయినిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ-1 కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించ డంతో పాటు గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ పరిశుభ్ర మైన వాతావరణాన్ని కల్పించాల ని సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సునీత,అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,నాగమణి,డాక్టర్ సుష్మ,ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్ వివాదంపై సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలో కాంగ్రెస్ నిరసన..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని,అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కి ఏకపక్షంగా ఎన్నికల అధికారి సహ





కరిస్తూ దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 13కోట్ల ప్రజల ఓట్లను తొలగించారని మండి పడ్డారు.సర్ చేపట్టడం వల్ల కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిందని అనైతికంగా దొంగ మార్గం లో గెలిచిన ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేసారు. అదే విధంగా రాబోయే ఎన్నికల్లో ఈవిఎం బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓట్లు చోరీ చేస్తూ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని పదే పదే చెబుతున్న ఎవ్వరు పట్టించుకోలేదని ఆనాడు రాహుల్ గాంధీ చెప్పిందే నిజమైందని అన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దేశం లో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఆర్ఎస్ఎస్ ఖూనీ చేస్తుందని ఇక వారి ఆటలు చెల్లవని వెంటనే ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ని అరెస్ట్ చేసి తీహార్ జైలులో వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

**మునగాల సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని, సీతానగరం గ్రామంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ బాదావత్ వీరయ్య శ్రీకారం చుట్టారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా మురుగునీరు రోడ్లపైకి రాకుండా, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవిత, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పల్లపు సతీష్, సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు, పుల్లూరి మైసయ్య, పుల్లూరు వెంకటేశ్వర్లు, పల్లపు సత్యం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**నల్లగొండ సెప్టెంర్ 28: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం మండలం: అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బుడిగ రమణమ్మ, భరతరాముడు దంపతుల కుమార్తె విజయ (30) కుటుంబానికి లైన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పేద కుటుంబానికి చెందిన విజయ మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన క్లబ్ సభ్యులు మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు, ప్రెసిడెంట్ బుడిగ శ్రీనివాసులు, చామల మహేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, నిమ్మల వీరస్వామి, బండారు శంకర్, దునుక వెంకన్న, బట్ట చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మా ఊరికి మిషన్ భగీరథ నీళ్లు కరువు

## - ప్రజావాణిలో వినతి పత్రం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ అనిల్





**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

కనీస అవసరాలను ఒకటైన మంచినీటి సమస్య గ్రామంలో తీవ్రంగా ఉంది. రెండు సంవత్సరాల నుండి మా ఊరికి మిషన్ భగీరథ రావడంలేదని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం జరిగిన ప్రజావాణిలో స్థానిక ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాదు కు మండల తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాది యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామం ఈ గ్రామానికి గత రెండు సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఈ విషయం పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదని తెలిపారు. పక్కన ఉన్నటువంటి గ్రామాలు అయినా కొల్లూరు షారాజిపేట తూర్పు గూడెం గ్రామాలు ఎత్తు పల్లాలు ఉన్నప్పటికీ ఆ గ్రామాలకు మిషన్ భగీరథ నీరు రావడం ఏందీ మా గ్రామానికి రాకపోవడం ఏంది అని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా మా గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ నీరు అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. లేనియెడల కాలి బిందెలతో రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల వెంకటేశ్వర్లు, సత్య ఋషి, వట్టిపెల్లి మంగ, నోముల రేణుక, బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి వేతనాలు అందుతున్నాయా

**ఆలేరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన పనికి వేతనాలు అందుతున్నాయా లేదా అని ఆడిటు లో భాగంగా ఆడిట్ పరిశీలనాధికారి శ్రీకాంత్ కూలీలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఉపాధి పనిలో భాగంగా సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శోభన్ బాబు హాజరై మాట్లాడుతూ మార్చి 31 2026 వరకు మా గ్రామంలో జరిగిన 28 రకాల పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ పరిశీలించారన్నారు. చేసిన పనికి వేతనాలు సరిగ్గా అందాయా లేదా అని పరిశీలన చేశారు. సోషల్ ఆడిట్ వలన పనిలో ప్రామాణికత పెరుగుతుంది ఉపాధి హామీ కూలీలకు పనికి సంబంధించిన అవగాహన పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చారి, పంచాయతీ కార్యదర్శి భవాని, వార్డు సభ్యులు అనిత, లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్ పిడుగుల శ్రీనివాస్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతితో పంట.. రైతుకు లాభం - రైతులకు కేవీకేగడ్డిపల్లిలో శిక్షణ

**గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించు కుని రైతులు ఆదాయాన్ని పెంచు కోవచ్చని కేవీకే శాస్త్రవేత్తలు సూచించారు. సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ,ఆత్మ హుజూ ర్నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్పిఎల్ కార్యక్రమంలో భాగంగా కేవీకేగడ్డిపల్లిలో సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జి డి.నరేష్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు. కేవీకేగడ్డిపల్లి శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ ప్రకృతి వ్యవసాయంలో కూరగాయల సాగు విధానాలు,తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఎ. కిరణ్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను ప్రోత్సహిం చాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ద్రావణాలు, కషాయాల తయారీ విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా నేర్పించారు. వివిధ పంటలకు అవసరమైన ద్రావణాలను రైతు ల చేత స్వయంగా తయారు చేయించి,పంటలకు వినియోగిం చే విధానంపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. అలాగే పంటల సాగుతో పాటు పశుపోషణను సమన్వయం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకునే అవకాశాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపిడీ (ఏటీఎంఎ) జి.నివేదిత, ఏ డి ఏ ఆర్.రవి,శాస్త్రవేత్తలు డి. నరేష్,సి.హెచ్.నరేష్,ఎ.కిరణ్, డాక్టర్ పి.అక్షిత్ సాయి,ఏఈవో లు ఎం.రమ్య,రియాజ్,డి. మనోజ్ తో పాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.



# ఆయకట్టును కాపాడుకుంటాం... తాగునీటి సమస్య తలెత్తకుండా కృషి చేస్తా..!

## – ప్రాజెక్టుల్లో నీళ్లు ఉంటే, విడుదల ఆపుతామా

## – 2028 నాటికి ఎస్ఎల్బీసీ పూర్తి చేసి – 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

## – నక్కల గండి,డిండి సహా పెండింగ్లో ఉన్న లిఫ్టు ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

## – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని,ఎల్ నినో తో పరిస్థితి క్లిష్టంగా మారిందని, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉంటే పంటలకు సాగునీరు విడుదల చేయకుండా ఉంటామా అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు సోమవారం మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసిన ఆయన సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలపై మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వేసిన పంటలు కాపాడడం తో పాటు, వచ్చే వేసవి ఆపై వరకు ప్రజలకు తాగునీటినిఅందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నడుమ జలాశయాలలో నీటి నిల్వలు తగ్గిపోయాయి అన్నారు.గత ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గం లో 878 కోట్ల రూపాయలతో 6 లిఫ్ట ఇరిగేషన్లకు శంకుస్థాపనలు చేయగా, తాము అధికారంలోకి వచ్చాక 175 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన 6 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లను తమ హయాంలోనే పూర్తి చేస్తామని తెలిపారు.నియోజకవర్గంలోని దున్నపోతుల గండి,బొత్తలపాలెం, కేశవాపురం, వీర్లపాలెం, నెల్లికల్ తదితర ఎత్తిపోతల పథకాలకు



నిధులు విడుదల చేశామన్నారు. తమ హయాంలోనే వాటిని పూర్తి చేస్తామని, బ్రాహ్మణ వెల్లేముల , ఉదయ సముద్రం, ఐటిపాముల లను కూడా తమ హోయంలోనే పూర్తి చేస్తామని తెలిపారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3,50,000 ఎకరాలకు సాగునీరందిస్తామని తెలిపారు. అలాగే నక్కలగండి,డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల నాగార్జున సాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న పంటలు కాపాడడంతో పాటు, చెరువులను నింపడం, హైదరాబాద్ వరకు తాగునీటిని అందిం



చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, రైతులకు సాగునీరందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. చంద్రశేఖర్, జెసి శ్రీనివాస్,నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, గుండు నరేందర్ గౌడ్,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలి – ఆర్డీఓ కృష్ణ రెడ్డి

**భువనగిరి,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**




మార్చి 2027లో గడువు ముగియనున్న వరంగల్– ఖమ్మం–నల్గొండ గ్రాడ్యు యేట్ల నియోజకవర్గ శాసన మండలి,స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.ఈ నేపథ్యంలో,01.11.2026ను అర్హత తేదీగా పరిగణనలోకి తీసుకుని, సదరు నియోజకవర్గానికి కొత్తగా ఓటర్ల జాబితాను (డెనోవో ) రూపొందించాల్సి ఉంది.దీనికి సంబంధించి భువనగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం.కృష్ణారెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ ప్రక్రియలో భాగంగా, 'ఓటర్ల నమోదు నియమాలు–1960'లోని నియమం 31(3) ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి డివిజన్,పరిధిలో నిర్ణీత ప్రదేశాలన్నింటిలోనూ బహిరంగ ప్రకటన జారీ చేసినట్లు ఆర్డీఓ తెలిపారు. 31 అక్టోబర్ 2023 నాటికి లేదా అంతకు ముందే డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లొమా ఉత్తీర్ణులై, సంబంధిత విశ్వ విద్యాలయం లేదా విద్యా సంస్థ నుండి డిగ్రీ, మార్కుల మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్ పొందిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు. అలాగే,సంబంధిత గ్రాడ్యుయేట్ల నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న అర్హులైన వ్యక్తులు, దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అయిన 06.11.2026 లోపు' ఫారం–18'ద్వారా తమ పేర్లను నమోదు చేసుకో వచ్చు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ, అర్హులైన ఓటర్లందరినీ గరిష్ట సంఖ్యలో నమోదు చేసేలా విస్తృత ప్రచారం కల్పిం చాలని భువనగిరి ఆర్డీఓ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.

# ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తి ఎన్నికయ్యారు.జిల్లా ఎంఎస్ఎఫ్ ఇన్చార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో,ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు కొత్తప ల్లి రవి మాదిగ అధ్యక్షతన మం డల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం,ఫీజు రీయింబర్స్మెంట్,హాస్టల్ వసతులు,విదేశీ విద్య తదితర అంశాలపై విద్యార్థులకు అండగా నిలవాలని సూచించారు.ప్రతి విద్యార్థి విద్యను కొనసాగించేలా అవగాహన కల్పించడమే ఎం ఎస్ఎఫ్ లక్ష్యమన్నారు.ఈ కార్య క్రమంలో నకిరేకంటి రవి మాదిగ,దూరే వినోద్,బరిగల సతీష్, ఆలంపల్లి శేఖర్ మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**పెద్దవూర సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)**

పోతునూరు గ్రామానికి చెందిన రెడ్డి నారయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి పరమార్శించి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డి నారయ్య మృతి కుటుంబానికి, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్, మూడో వార్డు నెంబర్ చిలువేరు శివ, నాలుగో వార్డ్ నెంబర్ మద్దూరి వెంకటేశ్వర్లు, పురం వంశీ, ఇనుపాముల భాస్కరాచారి, బూర వెంకటేశ్వర్లు, చిలుముల విజయ్, చింతాల వెంకన్న, పొదిళ్ల స్వరాజ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మృతుడికి నివాళులర్పించారు.





# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలోజాప్యం వద్దు

## పెండింగ్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.జిల్లా,మండల స్థాయిలో అందుతున్న ప్రజావాణి దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, కొత్తగా అందే అర్జీలను కూడా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను స్థానికంగానే పరిష్కరిస్తే ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన ఇబ్బంది తప్పుతుందని పేర్కొన్నారు.

**90 దరఖాస్తులు స్వీకరణ**

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 90 దరఖాస్తులు అందాయి. ఇందులో భూ, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 52, డీపీఓకు 5, డీఎంహెచ్ఓకు 4, డీడబ్ల్యూఓకు 3, ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అందిన దరఖాస్తులను శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీధర్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, డీడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్, జూడో పోటీలకు నకిరేకల్ గురుకుల విద్యార్థులు ఎంపిక

## గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు 'ఆసరా' స్వచ్ఛంద సేవా సంస్థ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

నకిరేకల్ (చెరువుగట్టు):ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ూ+ఖీ) బాక్సింగ్ మరియు జూడో పోటీలలో చెరువుగట్టులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (ు+ూఔ=ూ/జీజ (దీ) చీఖిఎఆతీవఖ్శ్రీ ఫ్ జష్ట్రవతీబజబస్త్రుబ) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**ఈ పోటీలలో ఖఅనవతీ-17 విభాగంలో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించిన ముగ్గురు విద్యార్థుల వివరాలు:**

సిహెచ్. నిపుణ్ (10వ తరగతి): బాక్సింగ్ (66–70 కేజీల విభాగం) గోల్డ్ మెడల్ . హరినాథ్ (10వ తరగతి): బాక్సింగ్ (54–57 కేజీల విభాగం) గోల్డ్ మెడల్ ప్రతీక్ కుమార్ (ఇంటర్ ప్రథమ సంవత్సరం – ఫ్రీజ): జూడో ఖ/17 (55 కేజీల విభాగం) గోల్డ్ మెడల్ జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా అభినందించి సన్మానించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకులానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ ఈ. నర్సింగ్ రావు, వైస్ ప్రిన్సిపాల్ శశిధర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, పీఈటీ కె. మహేష్, పీడీ కొంగరి వెంకటేశ్వర్లు, కోచ్‌లు రాము, శ్రీకాంత్, బోధనా సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వేగం

## పోలీస్ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై తక్షణ స్పందన

## బాధితులకు భరోసా కల్పించాలి - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను ఆశ్రయించినప్పుడు వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో వేగంగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ నరసింహ అధికారులను ఆదేశించారు. పోలీస్ ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పోలీస్ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడారు.వారి సమస్యలను సావధానంగా విని, వినతులను పరిశీలించారు. ఫిర్యాదుల స్వభావం, సంబంధిత అంశాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రతి ఫిర్యాదుపై బాధ్యతగా స్పందించాలి

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు పోలీస్ శాఖను ఆశ్రయించినప్పుడు వారికి సకాలంలో స్పందన అందించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదులపై విచారణను వేగవంతం చేసి, వాస్తవాలను నిర్ధారించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితులు తమ సమస్య పరిష్కారం కోసం పదేపదే పోలీస్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ప్రజలకు అవసరమైన సేవలు అందించడంతో పాటు అత్యవసర సమస్యలపై పోలీసులు వేగంగా స్పందించేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.

### గొడవలకు దూరంగా ఉండాలి

ప్రజా రక్షణ కోసం పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ నరసింహ తెలిపారు.ప్రజలు చిన్నచిన్న విషయాలకు గొడవలు,తగాదాలకు దిగకుండా సంయమనం పాటించాలని సూచించారు. సమస్యలు తలెత్తినప్పుడు పరస్పరం దాడులకు పాల్పడటం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.ఇరువర్గాల మధ్య తలెత్తే వివాదాలను పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని, అవసరమైన సందర్భాల్లో పోలీసులను ఆశ్రయించి చట్టపరమైన పరిష్కారం పొందాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం అందుబాటులో



ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

### ప్రజలకు పోలీస్ శాఖ భరోసా

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే పోలీస్ గ్రీవెన్స్ డే ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలకు చట్టపరమైన పరిష్కారం అందించే దిశగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ నరసింహ తెలిపారు.

# హాలియాలో ఇందిరమ్మ వెలుగులు...

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి




**హాలియా,సెప్టెంబర్29(ప్రజా జ్యోతి)** పేద ప్రజలందరికీ సురక్షితమైన గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు.స్థానిక మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి నూతన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు.మొదటి విడతలో భాగంగా ఎంపిక చేసిన 34 మంది అర్హులకు ఈ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్



చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుతుందని ఆకాంక్షించారు.ఇల్లు నిర్మించుకునే క్రమంలో లబ్ధిదారులు పరిమితికి మించి అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో పడకూడదని హితవు పలికారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. సొంతింటి కల నెరవేరుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం సహా మున్సిపల్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చిట్టిపోలు కరుణాసాగర్,చెరుపల్లి ముత్యాలు,కో-ఆప్షన్ సభ్యులు చెన్ను రాజేశ్వరి,వర్కాల శేఖర్ రెడ్డి,ఎండి రషీద్,హౌసింగ్ ఏఈ, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో తల్లీబిడ్డలకు ఆరోగ్యం

**చింతలపాలెం, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పౌష్టిక వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పాలు, పప్పులు, గుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహారంలో శరీరానికి అవసరమైన అనేక పోషక విలువలు ఉంటాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లులతో పాటు గర్భంలో పెరుగుతున్న శిశువుకు కూడా ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు కూడా సమతుల్య ఆహారం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల సూపర్వైజర్ సరిత, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ వినయ్ కుమార్, మోర్తాల వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం కళ్యాణి, అంగన్వాడి టీచర్లు షేక్ మస్తాన్ బీ, తోకల శైలజ, అంగన్వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసి వారిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేయాలి

**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో దళిత యువకుడు మనోజ్ పై దాడి చేసిన అగ్రకులనికి చెందిన ఏనుగు రాజ శేఖర్ రెడ్డి మైపాల్ రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగలు డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22న వినాయక నిమగ్నన కార్యక్రమంలో కులం పేరుతో దూషించి దాడి చేసి అత్యయత్నానికి పాల్పడిన ఏనుగు రాజశేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డిలను అరెస్టు చేసి రాజ రా అట్రాసిటీ కేసు నమోదు చేయాలి లేదంటే ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి మాదిగ మండల కన్వీనర్ బొట్ల పరమేష్ మండల్ నాయకులు ఆదవు బుచ్చయ్య గ్రామ యువసేన కొల్లూరు మధు మదిగా యస్ స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# సమాజ ఆరోగ్యానికి చిన్న పిల్లల ఎదుగుదలకు అంకితభావంతో పనిచేస్తుంది అంగన్వాడి టీచర్లు

**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

సమాజ ఆరోగ్యానికి చిన్న పిల్లల ఎదుగుదలకు అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు అని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మద్దూరి చంద్ర అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాసేవలో మైలురాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు సేవ సంకల్పు లో భాగంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్ మీలాన్ సేవా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడరూ. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను ఆశ వర్కర్లను హెల్పర్లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగేష్, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు రచ్చ శైలజ, ఐదవ వార్డు కౌన్సిలర్ పాసికంటి సంపత్, పట్టణ జనరల్ సెక్రెటరీ సృజన్ కుమార్, వెలగల వెంకటేష్, నర్సింలు రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

- టిపిసిసి అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ.భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని ఇందిరా గాంధీ విగ్రహం నుండి ప్రారంభమైన ఈ భారీ నిరసన ర్యాలీ ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ,శ్రీ అజారుద్దీన్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# పీడిత వర్గాల కోసం కలంతో పోరాడిన గొప్ప కవి గుర్రం జాషువా

- హెచ్ ఎం గుడిపాటి కోటయ్య

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**



పేద పీడిత వర్గాల కోసం కలంతో పోరాడిన గొప్ప కవి గుర్రం జాషువా అని ఇంచార్జ్ హెడ్మాస్టర్ గుడిపాటి కోటయ్య అన్నారు. మండలంలోని జప్తి వీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి గుర్రం జాషువా 131వ, జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా కుల మతాలకతీతంగా పేద,పీడిత ప్రజల కోసం పోరాడిన కవి అన్నారు.రాజు మరణిస్తే ఒక తార రాలిపోతుందని సుకవి మరణిస్తే ఒక తార గగనం ఎక్కుతుందన్నారు.రాజు రాతి విగ్రహాలలో జీవిస్తాడని సుకవి ప్రజల నాలుకల యందు జీవిస్తాడని తెలియజేసిన కవి జాషువా అని అన్నారు. అతి సాధారణ మధ్యతరగతి కుటుంబంలో అనేక చిత్కారాలు, చీదరింపులు ఎదుర్కొంటూ పద్మభూషణ్ అవార్డు వరకు వెళ్లడం ఆయన యొక్క కవిత్వ పటిమకు, పోరాట తత్వానికి నిదర్శనమన్నారు. అందుకే ఆయన నిఖిల లోకమెట్లు నిర్ణయించిన తిరుగులేదు నాకు విశ్వ నరుడ నేను అని చీకటికి ప్రతీకైనా గబ్బిలంతో తన యొక్క బాధలను ఏకరువు పెడుతూ ఎవరూ లేని సమయంలో నైనా శివునికి తన బాధను విన్నవించమని ఒక దళితుడిగా ఆవేదన చెందినటువంటి కవి అందుకే నేటి యువత జాషువాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి జలరాం,రవి తదితరులుపాల్గొన్నారు.

# పంచాయతీ పనుల్లో జాప్యం.. ప్రజావాణిలో ఫిర్యాదు




**చింతలపాలెం, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

గుడిమల్కాపురం గ్రామపంచాయతీలో వీధిలైట్లు, పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదంటూ గ్రామానికి చెందిన పోలోజు మహేష్చారి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చెత్త తొలగింపు, డ్రైనేజీల నిర్వహణ తదితర పనుల్లో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై సర్పంచును వివరణ కోరగా వీధిలైట్ల సమస్యను పంచాయతీరాజ్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి లైట్లు మంజూరు చేయించామని తెలిపారు. గ్రామపంచాయతీలో సిబ్బంది కొరత కారణంగా పారిశుద్ధ్య పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని, సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# కుల మత రహిత సమాజ నిర్మాణమే భగత్ సింగ్‌కు ఘనమైన నివాళి"

## భగత్‌సింగ్ ఆశయాలతో విద్యార్థులు, యువత ముందుకు సాగాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్

### - డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి మొరిగాడి పృథ్వీ




**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ , డి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్, డివైఎఫ్ఐ ఆలేరు టౌన్ కార్యదర్శి మొరిగాడి పృథ్వీ మాట్లాడుతూ. భగత్‌సింగ్ జీవితం, ఆయన ఆలోచనలు విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. యువతలో ప్రశ్నించే తత్వం, సామాజిక చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భగత్‌సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువతలోకి తీసుకెళ్లేందుకు ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఎం.డి రెహమాన్,అరుణ్,ప్రసాద్ డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ అధ్యక్షులు యాసరపు ప్రసాద్ మాజీ జిల్లా నాయకులు వద్దెమను విప్లవ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట

### - ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

### - పీఏసీఎస్ జూలూరు అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం

### - రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి

### - పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జూలూరు శుభం ఫంక్షన్ హాల్‌లో పీఏసీఎస్ అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ మేకల రమేష్‌గౌడ్‌తో పాటు ఈ సందర్భంగా చైర్మన్‌గా కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్‌గా మేకల రమేష్‌గౌడ్‌తో పాటు డైరెక్టర్లు కొత్తపల్లి శ్రీశైలం, బొచ్చు యాదమ్మ, సందేని కిషన్, జంగయ్య, పక్కిర్ మల్లారెడ్డి, అందేలా విజయ, జడల అంజయ్య, పల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల సుభాష్‌రెడ్డి, దుర్గం శ్రీశైలం, రామావత్ కిషన్ ప్రమాణ స్వీకారం చేశారు. నూతనరైతు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. రైతులకు రుణాలు, వ్యవసాయ సేవలను సకాలంలో అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పీఏసీఎస్ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని అన్నారు. అలాగే అర్ధవార్షిక సర్వసభ్య సమావేశంలో పీఏసీఎస్ కార్యకలాపాలు, రైతులకు అందుతున్న సేవలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రైతులకు మరింత చేరువగా సేవలను అందించేందుకు పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పలువురు సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, సర్పంచ్ కాసుల అంజయ్య, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీనివాస్, మర్రి నర్సింహారెడ్డి, పక్కిర్ నర్సిరెడ్డి, సీఈఓ నరసింహ, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక తనిఖి ప్రజా వేదిక ఏపీఓ అరుణకుమారి

**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మండల పరిషత్ కార్యాలయం ముందు వికసితు భారత్ గ్రామీణ రోజ్ గర్ అజ్వీక మిషన్ గ్రామీణలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక నేడు అనగా సెప్టెంబర్ 29 2026 మంగళవారం నిర్వహిస్తున్నామని ఏపీవో అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి 2025 నుండి మార్చి 31 2026 వరకు చేసిన పనులకు గాను సామాజిక తనిఖీ బృందం వారు 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారన్నారు. అందులో భాగంగా ఆలేరు మండలంలోని 16 గ్రామాలలో చేసిన సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు మరియు వేతన హక్కుదారులందరూ హాజరు కావలసిందిగా కోరారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలి..

- ఎస్సీ డిపార్ట్‌మెంట్ కమిటీలకు నియామక పత్రాలు అందజేత..
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- తెలంగాణ పిసిసి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి యేకుల రాజారామ్..
- పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేయడంలో ఎస్సీలదే కీలకపాత్ర..
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి..







**నల్గొండ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో నూతన కమిటీల నియామక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకుల రాజారావు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని అన్నారు. పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర కమిటీ నిర్దేశించే కార్యక్రమాలను క్రమశిక్షణతో అమలు చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఏకుల రాజారావు అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సిన అర్హులను గుర్తించి, వారికి పథకాలపై పూర్తి అవగాహన కల్పించి ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు సహకరించాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు వారధిగా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎస్సీ డిపార్ట్‌మెంట్‌ను జిల్లాలో గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా, మండల, నియోజకవర్గ కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఎస్సీలదే కీలకపాత్ర అని బోడ స్వామి అన్నారు. పార్టీ అప్పగించే ప్రతి బాధ్యతను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, బోగరి రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, ఓటు హక్కు వినియోగం, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని అన్నారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే అవకాశం తమకు లభించడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అవసరమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలతో పార్టీ శ్రేణుల అనుబంధాన్ని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా జనరల్ సెక్రటరీ బోగారి రామకృష్ణ, పెరిక ఆంజనేయులు, కొండపల్లి నగేష్, పెరిక హరిప్రసాద్, చంద్రయ్య, రవి, ఏకుల సురేష్, పెరమళ్ల అనిల్‌కుమార్, సుధాకర్, కురుపాటి గణేష్, పందుల రాజశేఖర్, ఎర్రోళ్ల శ్రీను, కృష్ణ, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను, మండల, నియోజకవర్గ కమిటీల నాయకులు, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం



**చింతలపాలెం, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన భవనం అందుబాటులోకి రావడంతో గ్రామపంచాయతీ పరిపాలనా కార్యక్రమాలకు మరింత సౌకర్యం కలగనుందని అన్నారు. గ్రామస్తులు తమ గ్రామానికి ఇప్పటికీ మట్టి రోడ్డు మాత్రమే ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామానికి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ శారదా సామ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తల సితారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి, తాళ్లూరి సత్యం, రామచందరావు, మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా.. కలకుంట్ల వినోద్ కుమార్ నియామకం..

**నల్గొండ సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):**

రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (సమాచార హక్కు సేవా సొసైటీ) నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా అనుముల మండలం, పులిమామిడి గ్రామానికి చెందిన కలకుంట్ల వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కె. బాబు రామ్ నాయక్ నియామక పత్రాన్ని జారీ చేశారు.వినోద్ కుమార్ సమాజ సేవ పట్ల కనబరుస్తున్న అంకిత భావం, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు బాబు రామ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం2005 పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు అవినీతి నిర్మూలనకు సంస్థ పరంగా కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కలకుంట్ల వినోద్ కుమార్ సొసైటీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



## లక్ష్యసాధనకు అండగా.. సర్పంచ్ రేణుక ' సిరి 'వితరణ

**దామరచర్ల, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉద్యోగార్థులకు అండగా తన వంతు వితరణ చూపారు మండల కేంద్రమైన దామరచర్ల సర్పంచ్ బంటు రేణుక సిరి.ఎస్ ఐ, కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న దామరచర్ల కు చెందిన యువత కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. స్వతహాగా విద్యార్థిగా ఉంటూనే, సొంత ఊరిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, అంది వచ్చిన అవకాశాన్ని ఒడిసిపట్టి, అతిపిన్నవయసులోనే సర్పంచిగా గురుతరమైన బాధ్యతను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు రేణుక సిరి. తండ్రి చూపిన స్ఫూర్తితో, బాబాయ్ సలహా తో విద్యార్థులకు, నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటున్నారు. ఆమె చూపిన వితరణకు గ్రామ పెద్దలు యువకులు ముఖ్యంగా నిరుద్యోగులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# 8వ డివిజన్ లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు..

- పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై పనిచేస్తా.. - 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్..
- పిల్లి రామరాజుకు పదవి ఉన్నప్పుడు అభివృద్ధి గుర్తుకు రాలేదు..
- స్వలాభం,రాజకీయ లబ్ధి కోసం పూటకో పార్టీతో పోటీ.. - కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పు?- దమ్ముంటే చర్చకు రా..- మాజీ కౌన్సిలర్ పిల్లి రామరాజుకు 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్ యాదవ్ సవాల్..





**నల్లగొండ, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్‌తో పాటు 9, 10వ డివిజన్లలో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్ యాదవ్ తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి సహకారంతో డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సోమవారం డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సంతోషిణి రమేష్ మాట్లాడుతూ.. మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.500 కోట్ల నిధులతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, దాదాపు 60 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. 8వ డివిజన్‌లో ఇప్పటికే సుమారు 10 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు.పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే క్రమంలో ప్రత్యేక కోటా కింద మంజూరైన 9 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన 30 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గంధంవారిగూడెం రోడ్డులో వినాయక చవితి సందర్భంగా తాత్కాలికంగా నిలిపివేసిన రోడ్డు పనులను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు.

**పాదయాత్రపై సంతోషిణి రమేష్ స్పందన..**

మాజీ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ డివిజన్ సమస్యలపై చేపట్టిన పాదయాత్రపై సంతోషిణి రమేష్ స్పందించారు. పిల్లి రామరాజు కుటుంబం సుమారు 20 సంవత్సరాల పాటు ఎంపీటీసీ, కౌన్సిలర్



తదితర పదవుల్లో ఉన్న సమయంలో డివిజన్ అభివృద్ధికి చేసిన పనులను ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. పదవి కోల్పోయిన తర్వాతే ప్రజా సమస్యలు గుర్తుకు రావడం ఏమిటని ప్రశ్నించారు. పాదయాత్రల ద్వారా రాజకీయ ప్రచారం చేయడం కంటే గతంలో పదవిలో ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం సముచితమని అన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారంటూ పిల్లి రామరాజుపై ఆమె విమర్శలు చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పాదయాత్రల ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో తాను చేసిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సంతోషిణి రమేష్ తెలిపారు. 8, 9, 10వ డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, గృహ నిర్మాణం తదితర పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల అలివేలు జానయ్య, డాక్టర్ అంజిబాబు, గుంజ కిషోర్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన మాజీ జెడ్పీటిసి వెంకట్ రెడ్డి



**ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిలవారిపూరు గ్రామానికి చెందిన పల్ల వెంకట్రెడ్డి మాజీ జెడ్పిటిసి సోమవారం మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంబడి డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయండి..!

## - ప్రభావిత గ్రామాలలో ప్రత్యేక కమిటీ వేసి అభివృద్ధి చేపట్టండి

## - ఎన్ఎస్పి క్యాంప్ ఖాళీ ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి

## - మంత్రిని అభ్యర్థించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (వై టి పి ఎస్ ) నిర్వాసితులకు ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని, ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో ప్రత్యేక కమిటీ వేసి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సోమవారం రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కోసం మిర్యాలగూడ కు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అభ్యర్థించారు. రాష్ట్రానికి వెలుగులు అందించే పవర్ ప్రాజెక్టు కోసం నిర్వాసితులు తమ విలువైన భూములను, జీవనోపాదిని వదులుకున్నారన్నారు. గత ప్రభుత్వం వారిని నిర్లక్ష్యంగా వదిలేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 400 మందికి ఉద్యోగాలు అందించామని, పరిహారం సక్రమంగా పంపిణీ చేశామని, మిగిలిన నిర్వాసితులకు, స్థానిక నిరుద్యోగులకు పవర్ ప్లాంట్ లో జీవనోపాధి కల్పించి న్యాయం జరిగేలా మంత్రి చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో ప్రత్యేక కమిటీలు వేసి డిఎంఎఫ్ టి, సిఎస్ఆర్ నిధుల ద్వారా అన్ని రంగాలలో పూర్తి అభివృద్ధి జరిగేలా సహకరించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పి పరిధిలో ఉన్న స్థలాలలో రిజిస్ట్రేషన్, తాహాసిల్దార్ తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని వినతి చేశారు. నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్, నర్సింగ్ కాలేజీ



వంటి నిర్మాణాలకు నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, మంత్రి చొరవ తీసుకొని పనులు వేగవంతంగా చేపట్టేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పెద్దలు జానారెడ్డి, మంత్రులు, ఎంపీ రఘువీరారెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామన్నారు. తాను ఏ వర్గానికో పరిమితం కాదని, పార్టీ మనిషిగా ఆపద కాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు నిరంతరం అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా తమ సహకారం అందజేస్తామన్నారు.



బిజెపి ఓటు చోరీ కుట్రకు తెరలేపిందని దానిని కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలని కోరారు. దేశంలో ప్రధానిగా రాహుల్ గాంధీని చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. పదేళ్లు అధికారంలో లేకపోయినప్పటికీ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల త్యాగం గొప్పది అన్నారు. వారు లేకపోతే తాము లేమన్నారు.కార్యకర్తలకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపాలెం పంచాయతీపై ఆర్టీఐ అస్త్రం

## - ఆరుగురు వార్డు సభ్యుల దరఖాస్తు..

## - నిధులు, పనులు, మోటార్ల కొనుగోళ్లపై ఆర్టీఐ

## - సాధారణ తనిఖీల్లో భాగంగానే రికార్డుల పరిశీలన

## - పంచాయతీ కార్యదర్శి



**చింతలపాలెం, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం గ్రామపంచాయతీలో కొంతకాలంగా చోటుచేసు కుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పంచాయతీకి సంబంధించిన రికార్డులను డీపీవో అధికారులు తీసుకెళ్లడం, గత తొమ్మిది నెలల్లో డీఎల్పీవో, డీపీవో స్థాయిలో విచారణలు జరగడం వంటి పరిణామాల నేపథ్యంలో తాజాగా ఆరుగురు వార్డు సభ్యులు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరుతూ ఎంపీఓకు దరఖాస్తు సమర్పించారు. పంచాయతీ పాలన, నిధుల వినియోగం, చేపట్టిన పనులు, కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను ఆర్టీఐ ద్వారా కోరారు. పంచాయతీకి వచ్చిన స్టేట్ ఫండ్స్, సెంట్రల్ ఫండ్స్, జనరల్ ఫండ్ వివరాలతో పాటు వాటి ద్వారా చేపట్టిన పనులు, ఖర్చులు, బిల్లులు, వౌచర్లు, తీర్మానాల ప్రతులను అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీ



పరిధిలో బోర్లకు ఏర్పాటు చేసిన మోటార్ల కంపెనీ, మోడల్, సామర్థ్యం, కొనుగోలు ధర, బిల్లుల వివరాలను కోరారు. బిల్లుల్లో పేర్కొన్న మోటార్లు, క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన మోటార్ల వివరాలను సరిపోల్చుకునేలా సమాచారం ఇవ్వాలని కోరారు. గతంలో డీపీవో జారీ చేసిన ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదని, పంచాయతీ సిబ్బంది విధులు, అధికారుల ఆదేశాల అమలుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఆర్టీఐలో కోరారు. ఇప్పటికే పంచాయతీ రికార్డులపై అధికారుల పరిశీలన, విచారణలు జరిగిన నేపథ్యంలో తాజాగా వార్డు సభ్యులు ఆర్టీఐ ద్వారా కోరిన వివరాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా, ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నాగుల మీరాను వివరణ కోరగా.. సాధారణ తనిఖీల్లో భాగంగానే పంచాయతీ రికార్డులను అధికారులు పరిశీలించారని తెలిపారు. సమయం లేకపోవడంతో కొన్ని రికార్డులను అధికారులు తమ వెంట తీసుకెళ్లారని, ఇందులో ఎలాంటి ప్రత్యేకత లేదని తెలిపారు. రికార్డుల పరిశీలన సాధారణ ప్రక్రియలో భాగమేనని పేర్కొన్నారు.

# రేబీస్‌పై అవగాహన అవసరం..

## - ప్రతి జంతువుకు టీకా.. ప్రతి కాటుకు తక్షణ చికిత్స..

## - అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి

**నల్గొండ, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి):**

ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతు హింస నివారణ సంఘం నల్గొండ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో రేబీస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుక్కలు, ఇతర జంతువుల కాటు, గీతలు లేదా లాలాజలం ద్వారా రేబీస్ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలు శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సూచన మేరకు యాంటీ రేబీస్ టీకాలు తీసుకోవాలని సూచించారు. పెంపుడు కుక్కలు, పిల్లులు తదితర జంతువులకు క్రమం తప్పకుండా రేబీస్ టీకాలు వేయించాలని, పిల్లలు తెలియని జంతువులను తాకకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రేబీస్‌ను నివారించవచ్చు- ప్రతి జంతువుకు టీకా, ప్రతి కాటుకు తక్షణ చికిత్స అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ జి.వి. రమేష్, ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఐఏఎస్, పీడీ డీఆర్‌డీఏ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నూతన బస్‌స్టాండ్, పోలీస్‌స్టేషన్ నిర్మించాలి

## - కలెక్టర్,ఎస్పీ,ఆర్టీసీ డిఎం లకు ప్రజా సంఘాలు,యూత్ వినతి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో 26 ఏళ్లుగా వినియోగంలో లేక శిథిలావస్థకు చేరిన బస్‌స్టాండ్ స్థానంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన బస్‌స్టాండ్ నిర్మించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ప్రజా సంఘాలు,గరిడేపల్లి యూత్ ఆధ్వర్యం లో వినతిపత్రం అందజేశారు. ప్రయాణికులు,విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే పోలీస్‌స్టేషన్‌కు సుమారు 50 సంవత్సరాలు పూర్తికావడంతో భవనం శిథిలావస్థకు చేరిందని నూతన పోలీస్ స్టేషన్ ను నిర్మించాలని కోరారు.బస్ స్టాండ్ సమస్యను పరిష్కరించాలని ఇప్పటికే అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన,ఎంపీడీవో గ్రీవెన్స్‌లో వినతిపత్రం,సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామని,నేరేడుచర్లలో మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశామని నాయకులు తెలిపారు.అయినా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బస్‌స్టాండ్‌లో నీడ,తాగునీరు, టాయిలెట్లు, ఫ్యాన్లు, కుర్చీలు, విద్యుత్ వంటి కనీస వసతులు లేక ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు,రైతులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు



.రెండు వైపుల నుంచి వచ్చే బస్సులు బస్‌స్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్,ఎస్పీ,ఆర్టీసీ డీఎంను కోరారు.ఈ వినతి పత్రం అందజేతలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి,బచ్చలకూరి నాగార్జున,వట్టెపు మధు,మచ్చ విష్ణు, మచ్చ ఆదాం,ఆలంపల్లి శేఖర్,కొత్తపల్లి పవన్,ప్రజా సంఘాల నాయకులు,యూత్ సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: ఎస్ఎఫ్ఐ పిలుపు

**దేవరకొండ, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి) :**
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పని చేయాలని, భగత్‌సింగ్ చూపిన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుడు షాహిద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగాలు, ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా.. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, దోపిడీ నిర్మూలన వంటి అంశాలపై బలమైన ఆలోచనలు కలిగి ఉన్నారని, వాటి సాధన కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. నేటి యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలంటే భగత్‌సింగ్ విప్లవ ఆలోచనలను అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నేతాల జయరాం, ఏన్నుపోతుల పరమేష్, నాగరాజు, శివ, అశోక్, అభిషేక్, భారత్, అజయ్, సంపత్, శ్రీకాంత్, ప్రేమ్, సాయిరాం, ఆంజనేయులు, చలపతి, అశ్వంత్, భాను, శివయ్య తదితరులు పాల్గొన్నారు.




# వ్యాపారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి)**
హాలియా పట్టణంలో కూరగాయల వ్యాపారుల సంక్షేమానికి తమ పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు.మున్సిపాలిటీ కార్యాలయంలో అన్నపూర్ణ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులు సోమవారం చైర్మన్‌ను కలసి, పట్టణంలో నూతన కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన చైర్మన్ చింతల చంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారు.వ్యాపారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన... త్వరలోనే మార్కెట్ ఏర్పాటుకు తగిన స్థల సేకరణతో పాటు, వ్యాపారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజాసౌకర్యార్థం పట్టణాభివృద్ధికి,వ్యాపారుల పురోగతికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వాతావరణం కల్పించాలి..

## - విద్యార్థుల హాజరు, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్







**నల్గొండ సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):**
విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకొని విద్యలో మంచి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల నమోదు, నూటికి నూరు శాతం హాజరు, పరిశుభ్రమైన ఆహారం, శానిటేషన్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 1,245 పాఠశాలల్లో 1,190 పాఠశాలలను ఇప్పటికే పరిశీలించగా 58 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని గుర్తించినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి వంద శాతం సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, సీనియర్ అధికారులు ఒక్కో పాఠశాలలోని ప్రధాన సమస్యను గుర్తించి రానున్న 15 రోజులు, నెల రోజుల్లో అందుబాటులో ఉన్న వనరులతో పరిష్కరించాలని సూచించారు. ముందుగా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించి, అనంతరం విద్యార్థుల విద్యాభివృద్ధిపై మరింత దృష్టి సారించాలన్నారు.విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలుషిత ఆహారం, పాము, ఎలుక కాట్ల నివారణతో పాటు మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాలలు, హాస్టళ్లను సీనియర్ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, అక్టోబర్ 25 నాటికి యూనిఫార్ముల పంపిణీ పూర్తి చేయాలని, ఎఫ్ఆర్ఎస్‌పై కలెక్టర్లు నిరంతరం సమీక్షించాలని సూచించారు..

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

## - ఉద్యమకారుడి కుటుంబానికి తొలి ఇందిరమ్మ'ఇంటి పత్రం అందజేత





**హాలియా, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

అర్హులైన ప్రతి నిరుపేదకూ సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని హాలియా మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు హాలియా మున్సిపాలిటీలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ... రాజకీయ పార్టీలకు అతీతంగా, పూర్తి పారదర్శకతతో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు.హాలియా మున్సిపాలిటీ పరిధికి మొత్తం 352 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,మొదటి విడతగా 34 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలు అందించినట్లు వెల్లడించారు.

### ఉద్యమకారుడి కుటుంబానికి తొలి ఫలం

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే తొలి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజూరు పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ సత్యం,ఆయన సతీమణి ఎనిక యాదమ్మలకు మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లతో కలసి అందజేశారు.స్వరాష్ట్ర కాంక్ష కోసం పోరాడిన ఉద్యమకారుల కుటుంబాన్ని గౌరవించి, వారి కల నెరవేర్చడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ... తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరేలా ఆసరాగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి, మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,కో-ఆప్షన్ సభ్యులు చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి,ఎండీ రషీద్, హౌసింగ్ ఏఈ,మున్సిపల్ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**



విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ,సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం అభినం దనీయమని ఎంపీడీవో సరోజ అన్నారు.సోమవారం గరిడేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో గురుపూజోత్సవం సందర్భంగా మండల,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయు లుగా ఎంపికైన వారికి సన్మానం చేసి అవార్డులు అందజేశారు. ఎంఈవో పానుగోతు ఛత్రు నాయక్ మాట్లాడుతూ విద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పాటు విలువలను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు,పాఠశాలల అభివృద్ధి,ఉత్తమ ఫలితాల సాధనలో కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా మరింత మంది స్ఫూర్తి పొందుతారని అన్నారు.మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు డి.నాగరాజు (ఇంగ్లీష్) టీజీఎంఎస్ గడ్డిపల్లి, డి.సునీల రాణి (ఫిజికల్ సైన్స్) జడ్పీహెచ్ఎస్ గరిడేపల్లి,టీ. శాంతకుమారి (ఇంగ్లీష్) జడ్పీహె చ్ఎస్ రాయినిగూడెం,బి.పద్మ (ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం) ఎంపీపీ ఎస్ రాయినిగూడెం,డి.జ్యోతి (సోషల్) కేజీబీవీ గరిడేపల్లి, ఆర్.రాంబాబు ఎంపీపీఎస్ కల్మల్‌చెరువు,జి.దీప్తి ఎంపీపీ ఎస్ గరిడేపల్లి,పి.రాంబాబు ఎంపీపీఎస్ ఎర్రకుంట,జి.రామ కృష్ణ ఎంపీపీఎస్ చిన్నగారకుంట తండా, బి.ఇందిర ఎంపీపీఎస్ కీతవారిగూడెం,ఎస్.రాజశేఖర్ ఎంపీపీఎస్ రేగులగడ్డ తండా, ఏ.అశోక్‌కుమార్ (సీఆర్పీ) జడ్పీహెచ్ఎస్ గరిడేపల్లి.జిల్లా స్థాయి ఉత్తములు పానుగోతు ఛత్రు నాయక్ (ఎంఈవో, గరిడే పల్లి),ఎం.సువాసిని (పీజీ సీఆర్ టీ,కేజీబీవీ గరిడేపల్లి),ఎం.కోటే శ్వరరావు (తెలుగు, జడ్పీహెచ్ ఎస్ పొనుగోడు),పి.వీరారెడ్డి (ఎంపీపీఎస్ రేగులగడ్డ తండా) లను సన్మానించి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.ప్రసన్నకుమారి,సీఆర్పీలు అశోక్,ఉమా,వెంకటేశ్వర్లు,ఉపా ధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలి..

## - పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి..

## - ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):



ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, మండల, డివిజన్ స్థాయిలో అందిన దరఖాస్తులను కూడా పరిశీలించి సకాలంలో పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల సమస్యలకు పరిష్కారం



అందించాలన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు 66, ఇతర శాఖలకు 82 కలిపి మొత్తం 148 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో డీఆర్వో దశరథ్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి) :

గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్య దర్శిగా చందంపేట మండలం చిత్రియాల గ్రామ పంచాయతీ సర్పంచ్ చాట్ల చిరంజీవి నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రమావత్ రవీంద్ర కుమార్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొత్త బాధ్యతలను చిరంజీవి సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్, సర్పంచ్ రమావత్ కిషన్, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, బాణావత్ భారత, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో అదరగొట్టిన మంజుల

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):

మండలంలోని దేశముఖిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ విద్యార్థిని దేగావత్ మంజుల రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటింది. హన్మకొండ జేఎన్ స్టేడియంలో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 5000 మీటర్ల పరుగులో కాంస్య పతకం, 4x100 మీటర్ల రిలేలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత మంజులను అభినందిస్తూ, ఆమె విజయం కళాశాలకు గర్వ కారణమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించా లని ఆకాంక్షించారు.




# బడికి పునరుజ్జీవం.. రాజశేఖర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

గరిడేపల్లి,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):

మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభింపజేసి, విద్యార్థులను చేర్పిస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్న గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా పాఠశాల ఎస్ జీటీ ఉపాధ్యాయుడు ఎస్.రాజ శేఖర్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాల మూతపడిన సమయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న రాజశేఖర్ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేసి ప్రస్తుతం 21 మంది విద్యార్థులు విద్యనభ్యసించేలా చేశారు. పాఠ్యాంశాలతో పాటు గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ ప్రత్యేక బోధన అందిస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంఈఓ, తోటి ఉపాధ్యాయులు రాజశేఖర్‌ను అభినందించారు.



# హిందీ బోధనలో వినూత్నతకు పెద్దపేట టీఎల్ఎంల ప్రదర్శనతో ఆకట్టుకున్న ఉపాధ్యాయులు.

నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:

జడ్పీహెచ్ఎస్ నడిగూడెం పాఠశాలలో సోమవారం యూపీ స్థాయి హిందీ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు ఆర్. శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాలల్లో హిందీ బోధన తీరుపై సమీక్షించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మండల విద్యాధికారి వనం సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేలా బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఎం.డి. మౌలానా, ఎస్.కె. రంజాన్ బేగం ఆర్పీలుగా వ్యవహరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యసన సామగ్రి (టీఎల్ఎం)ను ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలి సమక్షంలో ప్రదర్శించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా సృజనాత్మకంగా రూపొందించిన టీఎల్ఎంలను అధికారులు అభినందించారు. అలాగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందీ ఉపాధ్యాయులు సాజిదా, నిర్మల, పర్వీన్, రాజశేఖర్‌లను కాంప్లెక్స్ సమావేశంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



# పేదల డాక్టర్ నిరంజన్ అకాల మృతి తీరని లోటు

## – కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

## – రూ.21 వేల ఆర్థిక సాయం అందజేత

## – బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి



**చౌటుప్పల్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

దేవలమ్మ నాగారం తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నిరుపేదలకు దశాబ్దాలుగా ఉచిత వైద్య సేవలందించి, నిజమైన 'పేదల డాక్టర్'గా పేరుగాంచిన గ్రామీణ వైద్యుడు నిరంజన్ ఆకస్మిక మృతి ప్రజలకు తీరని లోటని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవలమ్మ నాగారంలోని డాక్టర్ నిరంజన్ నివాసానికి బీఆర్ఎస్ నాయకులు వెళ్లి, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు పార్టీ తరపున రూ.21 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వసతులు సరిగ్గా లేని దుస్థితిలో నిరుపేదలకు డాక్టర్ నిరంజన్ అండగా నిలిచారన్నారు. ఏనాడూ డబ్బును ఆశించకుండా, కేవలం మానవతా దృక్పథంతో వైద్యం అందిస్తూ ఎంతోమందికి ఆపద్బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని పేదలకు ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఆయన నిస్వార్థ సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండ విజయ్‌కుమార్, దోనూరి జనార్దన్‌రెడ్డి, పాక రాము,మల్కాపురం లింగస్వామి, గుడ్డేటి నరసింహ, జానీగాల నరసింహ, ఎచరి అనిల్, సుర్కంటి సుధాకర్‌రెడ్డి, రహీమ్, షానుర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి "స్మార్ట్ రేషన్ కార్డులు"

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**





పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పోచంపల్లి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగూరి పాండు, మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లసామి, రావుల జంగయ్య, మర్రి నర్సింహారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలకవీడు మండల కేంద్రంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి

**పాలకవీడు, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండల కేంద్రంలో బ్యాంకును ఏర్పాటు చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సోమవారం రోజు పాలకీడు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చి ప్రజలు పడుతున్న సమస్యలను ఎంపీడీవో కి వివరించారు. పాలకీడు మండలం కొత్తగా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న స్థానిక ప్రజల అవసరాల కోసం కనీసం ఇప్పటివరకు ఒక్క బ్యాంకు కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. తక్షణమే ఎంపీడీవో కలెక్టర్ కి మండలంలోని బ్యాంకు సమస్యను తెలియజేసి వెంటనే మండల కేంద్రంలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించి ప్రజల అవసరాల కోసం తప్పక బ్యాంకును ఏర్పాటు చేసి సామాన్యుల ఇబ్బందులు తొలగించాలని వేడుకొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తీర్దాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# నల్లగొండలో "స్పాట్ సమోసా పాయింట్" ఘనంగా ప్రారంభం..

## అన్ని రకాల రుచికరమైన సమోసాలు ఉంటాయి..




**నల్లగొండ సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):**



నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "స్పాట్ సమోసా పాయింట్" షాపును సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ డి.ఎస్.పి శివరామ్ రెడ్డి హాజరై, రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, జిల్లా జనరల్ సెక్రటరీ బోగరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవరకొండ రోడ్డు పరిసర ప్రాంత ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన సమోసాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ షాపు ప్రొప్రైటర్లు పోలె సైదులు, కావేరి, మరియు దోరెపల్లి శంకర్, పూజ మాట్లాడుతూ... తమ వద్ద ఎంతో రుచికరమైన, పరిశుభ్రమైన సమోసాలు, మిర్చీలు ఆలు సమోసాలు అందుబాటులో ఉంటాయని, ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకుల బంధుమిత్రులతో పాటు పలువురు ముఖ్య నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, పెరిక చిట్టి, రెడపాక విజయ్ ఎర్రోళ్ల శ్రీను కురిపాటి గణేష్, రాజు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వృద్ధుల సైబర్ భద్రతపై అవగాహన

**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

డిజిటల్ సేవలను వినియోగించే క్రమంలో వృద్ధులు సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు సూచించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ప్రణమ్ డే కేర్ సెంటర్‌లో నాలుగో రోజు 'సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధులపై వేధింపుల నుంచి రక్షణ' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సంక్షేమ శాఖ,పోలీస్ శాఖ సైబర్ వింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సైబర్ వింగ్ అధికారులు వృద్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటీపీ, యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోసాలను గుర్తించే విధానాలను వివరించారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించరాదని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడంతోపాటు డిజిటల్ సేవలను సురక్షితంగా ఉపయోగించుకోవాలని తెలిపారు.





**వేధింపులపై ఫిర్యాదు చేయాలి**

వృద్ధులపై వేధింపులు, నిర్లక్ష్యం, దోపిడీకి వ్యతిరేకంగా అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణ, ఫిర్యాదుల పరిష్కార విధానం, పోలీసుల సహాయం, జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) ద్వారా అందించే న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. వృద్ధుల భద్రత, గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ కోటేశ్వరి, మెడికల్ ఆఫీసర్ వాసవి, సైబర్ వింగ్ పోలీసులు మహేష్, విద్యాసాగర్, హమీద్‌ఖాన్, రమేష్, వినోద్‌కుమార్, ప్రియాంక, డే కేర్ సెంటర్ నిర్వాహకులు సౌమ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చుక్క రజినీకాంత్ అన్నారు. సోమవారం పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని రజినీకాంత్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# కారుణ్య నియామకంలో అక్రమాలు..ఉద్యోగిపై సస్పెన్షన్

## డబ్బులు డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్‌పై వేటు

### - అదనపు కలెక్టర్ నేతృత్వంలో సమగ్ర విచారణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

రోడ్లు, భవనాల (ఆర్అండ్‌బీ) శాఖలో కారుణ్య నియామకం కోసం డబ్బులు డిమాండ్ చేసి, నగదు చెల్లించిన మరో అభ్యర్థికి పోస్టింగ్ కట్టబెట్టారన్న ఆరోపణలపై జూనియర్ అసిస్టెంట్ శ్రీరామ్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెండ్ చేశారు.ఆర్అండ్‌బీ శాఖలో వాచ్‌మెన్‌గా పనిచేసిన మండపల్లి భరత్‌బాబు 2023లో మృతి చెందగా,ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాల్సి ఉంది.అయితే పోస్టింగ్ కోసం డబ్బులు డిమాండ్ చేశారని,భారీ మొత్తాన్ని చెల్లించలేకపోవడంతో నియామకాన్ని పెండింగ్‌లో పెట్టారని బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఇదే సమయంలో డబ్బులు చెల్లించిన మరో వ్యక్తికి అదే పోస్టింగ్ ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి.



**సమగ్ర విచారణకు ఆదేశం**

బాధితుడి ఫిర్యాదుపై ప్రాథమిక సమాచారాన్ని పరిశీలించిన కలెక్టర్.. జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడంతోపాటు వ్యవహారంపై సమగ్ర విచారణకు ఆదేశించారు.అదనపు కలెక్టర్, ఆర్అండ్‌బీ ఎస్ఈ, ఆడిట్ అధికారి సభ్యులుగా విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలు, సంబంధిత సిబ్బంది పాత్రపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించారు.

# గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి) :**

పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఓటర్గా తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టు పూర్తిగా రద్దయిందని అందువలన పాత, కొత్త ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.రాష్ట్రంలో జరుగుతున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రతి ఓటరు తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు ఇలా పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీల వైఖరి, వారి పనితీరును పరిశీలించి ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు.ఉమ్మడిఎ నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటు నమోదు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు, ఇతర రంగాల్లో ఉన్న పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని రవీంద్ర కుమార్ కోరారు.ఓటు హక్కు మన బాధ్యత అని, మన భవిష్యత్తుకు మన నిర్ణయం అనే స్ఫూర్తితో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు .

ప్రజాజ్యోతి

మంగళవారం 29 సెప్టెంబర్ 2026

# విద్యార్థుల ఆహార భద్రతకు పెద్దపీట!

- ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- వంటశాలలు,ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ
- కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన,సురక్షితమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యానికి తావివ్వరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆహారం కలుషితం కావడం,ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఆహార పదార్థాల నిల్వ నుంచి వంట,పంపిణీ వరకు ప్రతి దశలోనూ పరిశుభ్రత,నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు.వంటశాలల పరిశుభ్రత,ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానాలు, విద్యార్థులకు అందించే భోజనంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఎలుకలు, పాముల వల్ల విద్యార్థులకు ప్రమాదాలు తలెత్తకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థలను తరచూ ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు.రాష్ట్రంలోని పాఠశాల విద్య,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్షించారు.సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొన్నారు.

**ఆహారం నుంచి వసతుల వరకు నిరంతర పర్యవేక్షణ**

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు భంగం కలగకుండా ఆహార నాణ్యతతో పాటు పారిశుధ్యం, ఉపాధ్యాయులువిద్యార్థుల హాజరు, మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. అవసరమైన చోట వంటశాలల ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు.రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు వెచ్చని నీరు, దుప్పట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు. దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన వివరాలను డ్యాష్‌బోర్డ్, ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల హామీ.. పేదలకు ఎదురుచూపులే!

## మూడేళ్లు గడిచినా పేదల సొంతింటి కల నెరవేరలేదు

- బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు.

**నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:**



ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి పేదల సొంతింటి కలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏడాదికి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు గడిచినా పేదల ఎదురుచూపులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ప్రభుత్వం నుంచి వచ్చే సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయని తెలిపారు.రామచంద్రపురం గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఒక్కో గ్రామానికి 600 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, చివరకు 180 ఇళ్లకే మంజూరు చేశారని ఆంజనేయులు పేర్కొన్నారు. దీంతో అర్హత ఉన్న అనేక మంది పేద కుటుంబాలకు ఇళ్లు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. మంజూరైన ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సకాలంలో అందక లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అర్హులైన పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఇళ్ల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని కుటుంబాలు, పేదరికంలో ఉన్న అర్హులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని అన్నారు.అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, మంజూరైన ఇళ్లకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఆంజనేయులు కోరారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని సకాలంలో అందిస్తే పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రతి అర్హమైన పేద కుటుంబానికి సొంత ఇల్లు అందే వరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆంజనేయులు డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# సూర్యాపేట నిరసన కార్యక్రమానికి నడిగూడెం నుంచి భారీగా తరలిన శ్రేణులు

**నడిగూడెం, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పీసీసీ కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నడిగూడెం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క బిక్షపతి మాట్లాడుతూ.. జ్ఞానేశ్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, సర్పంచులు దున్నా శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, కంభంపాటి సరిత చైతన్య, కేశగాని సరిత లక్ష్మణ్, ఉప సర్పంచులు ఎలుగూరి నాగరాజు, నలమాద వీరబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, బాణాల నాగరాజు, బడేటి వెంకటేశ్వర్లు, రేపాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ ఉల్లంఘన పై వార్డ్ సభ్యుడు హరీష్ ఆగ్రహం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**అనంతగిరి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28**

అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో జరిగిన బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘించడం పై 7 వ వార్డు సభ్యులు నలమాద హరీష్ తీవ్రంగా ఖండించారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధికారికంగా జరిగే ఏ కార్యక్రమానికైనా సంబంధిత అధికారులు గ్రామ పాలకవర్గానికి, వార్డ్ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వడం ప్రోటోకాల్ ప్రకారం తప్పనిసరి అని అన్నారు. కానీ బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో అధికారులు ఆ నిబంధనను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధికి కనీస సమాచారం కూడా ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం ప్రోటోకాల్ ఉల్లంఘన కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధుల హక్కులను మరియు వార్డు ప్రజల ప్రాతినిధ్య హక్కును భంగపరచడమే అని హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ అతిక్రమించిన అధికారులు, బాధ్యులపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

